ఈవీఎం, వీవీప్యాట్స్ భద్రతకు

## పటిష్ట చర్యలు తీసుకోవాలి

వివరాలు లోపలి పేజీల్లో

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టం అమలుపై ఫిర్యాదులకు

## ప్రత్యేక పోర్టల్



17వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
సూర్య
ఎన్టీఆర్ - కృష్ణా
శుక్రవారం 1 డిసెంబర్ 2023 పేజీలు 8

# పథకాలందాలి





కేంద్రం అమలు చేస్తున్న పథకాలు ప్రజలందరికీ చేరవేయడం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ముఖ్య ఉద్దేశం

ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలి

దుర్బలమైన ప్రజల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలి

రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** అర్హులైన ప్రజలందరూ కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేలా కృషి చేయాలని రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అన్నారు. వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం గురువారం బందరు మండలం సుల్తానగరం గ్రామం సుమ కన్వెన్షన్‌లో జిల్లా అధికార యంత్రాంగం ఎంతో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత కేంద్ర సంక్షేమ పథకాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు 2

## సీఎం జగన్ గెలుపు.. పేదల గెలుపు



సంపన్నుల కోసమే చంద్రబాబు పని చేస్తారు

చంద్రబాబు ఎక్కువ పథకాలు అమలు చేస్తానని చెప్పడం విడ్డూరం

14 సంవత్సరాలు రాష్ట్రాన్ని అధోగతిపాలు చేశారు

ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని మోదుమూడి సచివాలయ పరిధిలో గల రామకోటిపురం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ గ్రామంలో సమస్యలను అడిగి తెలుసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. పేదల అభ్యున్నత కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తుంటే సంపన్నుల కోసం చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గెలుపు పేదల గెలుపన్నారు. చంద్రబాబు అధికారంలోనికి వస్తే ఇంతకంటే ఎక్కువ పథకాలు అమలు చేస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందని, గతంలో 14 సంవత్సరాలు రాష్ట్రాన్ని అధోగతిపాలు చేసిన చంద్రబాబు అధికారంలోనికి రాగానే సంపద సృష్టిస్తానని చెప్పడం ఆయన మాయమాటలు మిగతా 7లో

విజయవాడలో.. 8లో

## ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్



## సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

వివరాలు 4లో

# పథకాలందాలి



(మొదటిపేజీ తరువాయి)

వికసిత్ భారత్ సంకల్పయాత్ర డిజిటల్ ప్రచార వాహనానికి రాష్ట్ర గవర్నర్ పచ్చ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి ఉజ్వల యోజన, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, పథకాల అమలుపై అవగాహన కల్పించేందుకు సంబంధిత శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలలు రాష్ట్ర గవర్నర్ జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో డ్రోన్ ఫ్లై ద్వారా నానో ఎరువులు, పురుగు మందులు పంటలపై పిచికారి చేసే విధానం గవర్నర్కు వివరించారు. అనంతరం జరిగిన సమావేశంలో రాష్ట్ర గవర్నర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక సంక్షేమ పథకాలు, వాటి ప్రయోజనాలు అర్హులైన ప్రజలందరికీ చేరవేయడం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధికారులు ప్రజా సంఘాలు ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. అర్హులై వుండి ఇంకా కేంద్ర ప్రభుత్వ పథకాలు పొందని ప్రజలు ముఖ్యంగా దుర్బలమైన ప్రజల పట్ల ప్రత్యేక దృష్టి సారించి పూర్తి స్థాయిలో అందరూ వినియోగించుకునేలా చూడాలన్నారు. అంతకు మునుపు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర పథకాల అమలులో ప్రజల సంతృప్తిని సాధించడానికి, వాటిపై ప్రజలకు అవగాహన కల్పించాలన్న ముఖ్య ఉద్దేశంతో దేశవ్యాప్తంగా అన్ని పంచాయితీలు, నగర పంచాయతీలు, పట్టణ, స్థానిక సంస్థల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్రకు శ్రీకారం చుట్టారన్నారు. అర్హులైనప్పటికి ప్రయోజనం పొందని బలహీనవర్గాలకు పథకాలు అందించడం, పథకాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడం, పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి అనుభవాలను పంచుకొని, మరింతగా మెరుగు పరచడం, అర్హులైన లబ్ధిదారుల నమోదు ఈ యాత్ర ప్రధాన లక్ష్యం అన్నారు. నవంబర్ 25 తేదీ నుండి జనవరి 26 వరకు జిల్లాలోని 491 గ్రామాల్లో 60 రోజుల్లో మచిలీపట్నం నగరపాలక సంస్థతోపాటు గుడివాడ పెడన వైయస్సార్ తాడిగడప మున్సిపాలిటీలతోపాటు ఉయ్యూరు నగర పంచాయతీలో మొత్తం 11 ప్రదేశాల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్రను జిల్లాకు కేటాయించిన 5 ప్రచార వాహనాల ద్వారా కార్యక్రమాలు నిర్వహించేలా షెడ్యూలు రూట్ మ్యాప్ రూపొందించామన్నారు. కార్యక్రమాల నిర్వహణకు జిల్లా మండల గ్రామ స్థాయిలో అన్ని శాఖల అధికారులతో కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 17 కేంద్ర పథకాల ద్వారా లబ్ధి పొందిన వివరాలు కలెక్టర్ తెలియజేశారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక మాట్లాడుతూ ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన పథకాలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎం వి ఎస్ నాగిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలవుతున్న పథకాలు మారుమూల గ్రామాల ప్రజలకు చేరేలా వికసిత్ భారత్ సంకల్పయాత్ర ప్రచార వాహనాలు ద్వారా కృషి చేయాలన్నారు. రాష్ట్ర గ్రామ వార్డు సచివాలయాల శాఖ కార్యదర్శి జి లక్ష్మీశా కేంద్ర పథకాల అమలు వివరించారు.

### సాంస్కృతిక కార్యక్రమాలు

పర్యావరణహిత సేద్యాన్ని చేయడం ద్వారా భూమాతను ఎలా పరిరక్షించుకోవాలో బాలాజీ విద్యాలయం విద్యార్థినులు చక్కటి గేయ నృత్య ప్రదర్శన ద్వారా చైతన్య పరిచారు. కళాజాత బృందం కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రదర్శించిన బుర్రకథ కళారూపం అందరినీ ఆకట్టుకుంది. తొలుత



బాలాజీ విద్యాలయం, లిటిల్ ఫ్లవర్ పాఠశాలల విద్యార్థినులు కూచిపూడి నృత్య సంప్రదాయంలో స్వాగత గేయ నృత్య ప్రదర్శనతో రాష్ట్ర గవర్నర్, ఆహుతులకు స్వాగతం పలికారు.

### లబ్ధిదారుల అభిప్రాయాలు

ఎస్ ఎన్ గొల్లపాలెం గ్రామానికి చెందిన రమేష్ బాబు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద 6000 రూపాయలు మూడు విడతల్లో పొందినట్లు, ఈ మొత్తాన్ని పంట సాగు పెట్టుబడిగా వినియోగించుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. గూడూరు మండలం మల్లవోలు గ్రామానికి చెందిన పంచకర్ల నరసింహారావు తన తండ్రి కాలంలో తాటాకు ఇల్లు ఉండేదని పీఎంఏవై పథకం కింద 1.80 లక్షల రూపాయలు పూర్తి సబ్సిడీ లబ్ధి పొందానని, పక్కా ఇల్లు నిర్మించుకున్నట్లు తెలిపారు.

స్థానిక భాస్కరపురంకు చెందిన కీర్తి శాంతి అంగన్వాడి కేంద్రం ద్వారా పోషకాహారం తీసుకున్నట్లు, ఆరోగ్యంగా డెలివరీ అయ్యానని, తన పాపకు ప్రస్తుతం మూడు సంవత్సరాల వయస్సు అని, అంగన్వాడి ప్రీ స్కూల్లో చేర్పించినట్లు ప్రభుత్వం గర్భవతులకు, బాలింతలకు, శిశువులకు పోషకాహారం అందించే పథకం ద్వారా ప్రయోజనం పొందినట్లు తెలిపారు.

రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకుండా కేవలం సంప్రదాయ జీవన ఎరువులు వినియోగించి మంచి దిగుబడులు సాధిస్తున్న ఆదర్శ రైతు గణేశన రమేష్ బాబు( సుల్తానగరం)ను, స్వయం ఉపాధి కల్పించడంలో గుడివాడకు చెందిన ఆదర్శ జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తోట మునెమ్మను, జలజీవన్ మిషన్ క్రింద బంటుమిల్లి మండలం మలపరాజు గూడెం గ్రామంలో స్వచ్ఛమైన తాగునీటితో నూరు శాతం కుళాయి కనెక్షన్లు అందించినందుకు గ్రామ సర్పంచ్ దూసనపూడి అవతారం కు రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా మెమెంటోలు అందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ



వివిధ రాష్ట్రాలలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం అమలు గురించి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ప్రత్యక్ష ప్రసారం వీక్షించారు. జిల్లా పరిషత్ సీఈవో జ్యోతి బసు వందన సమర్పణ గావించారు. జిల్లా ఎస్పీ పి జాషువా, డిఆర్ఓ పెద్ది రోజా, డిపివో నాగేశ్వర్ నాయక్, ఆర్డీవోలు ఎం.వాణి, పద్మావతి, డ్వామా, డియార్డియే పిడిలు జి వి సూర్యనారాయణ, పి ఎస్.ఆర్ ప్రసాద్, వివిధ శాఖల జిల్లా అధికారులు కార్యక్రమ ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు, కేడీసీసీ బ్యాంక్ చైర్ పర్సన్ తాతినేని పద్మావతి, నగర మేయర్ చిటికెన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్లు శీలం భారతి, మాడపాటి విజయలక్ష్మి పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



మచిలీపట్నం, మేజర్న్యూస్ : వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. గురువారం ఉదయం మచిలీపట్నం మండలం, సుల్తాన్నగరంలో మచిలీపట్నం – విజయవాడ జాతీయ రహదారి పక్కన ఉన్న సుమ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ యస్.అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థులతో పాటు జానపద కళాకారులు ప్రదర్శించిన నృత్య రూపకాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ముందుగా స్థానిక రాజుపేటకు చెందిన లిటిల్ ఫ్లవర్ పాఠశాల విద్యార్థులు స్వాగతం.. సుస్వాగతం అంటూ వేదికపై ఆసీనులైన రాష్ట్ర గవర్నర్ కు కూచిపూడి నృత్యంతో స్వాగతం పలికారు.

అనంతరం, ఆధునిక కాలంలో రసాయనిక ఎరువులతో చేస్తున్న వ్యవసాయం వల్ల భూమికి జరుగుతున్న దుష్పరిణామాలను వివరిస్తూ స్థానిక శ్రీ బాలాజీ విద్యాలయం పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్య రూపకం విశేషంగా ఆకట్టుకుంది. రసాయన ఎరువుల వాడకం వల్ల గాలి, నీరు, నేల కలుషితం అయ్యి భూసారం క్షీణిస్తోందని, పర్యావరణహితమైన సేంద్రియ వ్యవసాయం వైపు రైతులందరూ అడుగులు వేయాల్సిన ఆవశ్యకతను తెలియజేస్తూ విద్యార్థులు నృత్యాన్ని ప్రదర్శించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి పథకాలపై అవగాహన కల్పిస్తూ జానపద కళాకారులు బుర్రకథను ప్రదర్శించారు. కేంద్ర ప్రభుత్వం అర్హులైన వారికి అందిస్తున్న ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, పీఎం విశ్వకర్మ యోజన, పీఎం హర్ ఘర్ జలజీవన్ మిషన్, పిఎం జన్ ధన్ యోజన, పీఎం సురక్ష బీమా యోజన, పీఎం ఉజ్వల యోజన వంటి 17 రకాల కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన పరుస్తూ బుర్రకథను ప్రదర్శించారు.



### ఈవీఎం, వీవీప్యాట్స్ భద్రతకు

# పటిష్ట చర్యలు తీసుకోవాలి

### అధికారులతో జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, నవంబర్ 30, మేజర్ న్యూస్ :** ఎన్నికలు, రెవెన్యూ, పోలీస్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఈవీఎం, వీవీప్యాట్ గోదాము భద్రతకు పటిష్ట చర్యలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆదేశించారు. గురువారం గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ గోదామును కలెక్టర్ డిల్లీరావు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ప్రతి నెల ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్వో ఎస్వీ నాగేశ్వరరావు, కలెక్టరేట్ ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న ఐదుగురు అరెస్ట్



**గన్నవరం, నవంబర్ 30, మేజర్ న్యూస్ :** గన్నవరం ప్రాంతంలో గంజాయి తాగడంతో పాటు విక్రయిస్తున్న ఐదుగురు యువకులను అరెస్టు చేసినట్లు డీఎస్పీ జయసూర్య తెలిపారు. గురువారం గన్నవరం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గంజాయి విక్రయిస్తున్న వారిని ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామానికి చెందిన తమ్మిన విజయ్ చౌదరి, గన్నవరం మండలం రాజు కాలనీకి చెందిన కటారి నరేష్,, తేలప్రోలు కు చెందిన కటారి నవీన్, గన్నవరం దళితవాడకు చెందిన రాచేటి శ్యాం ప్రసాద్, విజయవాడ రూరల్ మండలం కండ్రికకు చెందిన తోట యతీష్‌లు గంజాయి విక్రయించడం వృత్తిగా చేసుకున్నారని తెలిపారు. చెడు అలవాట్లకు బానిసలైన వీరు గంజాయి విక్రయించగా వచ్చిన సొమ్ముతో జల్సాలు చేస్తున్నారని చెప్పారు. గన్నవరం సీఐ పి.కనకారావు ఆద్వర్యంలో, గన్నవరం ఎస్ఐ. నవీన్ కుమార్, సిబ్బందితో బృందాలుగా ఏర్పడి గంజాయి విక్రయిస్తున్న వ్యక్తులపై నిఘా పెట్టినట్లు వివరించారు. ఈనెల 29 వ తేదిన రాత్రి సుమారు 8 గంటల సమయంలో గన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో గల అల్లా పురం గ్రామం వద్ద ఏలూరు కాలువ సమీపంలో గంజాయి విక్రయిస్తున్న ఐదుగురు యువ కులను అదుపులోకి తీసుకొని విచారించగా తమ్మిన విజయ్ బాబు, కటారి నరేష్, కటారి నవీన్, కగ్గా నరేంద్ర, గాంధీలు ముఠాగా ఏర్పడినట్లు పోలీసుల విచారణలో తేలిందని తెలిపారు. విశాఖపట్నం జిల్లా, అరకు దగ్గర ఉన్న బొరగల్లు ఏజెన్సీ ప్రాంతానికి వెళ్లి అక్కడ నుండి కేజీ 1500 రూపాయలు చొప్పున 5 కేజీల గంజాయిని కొనుగోలు చేసి, దానిని గన్నవరంకి తీసుకొని వచ్చి అల్లాపురం గ్రామంలోని ఏలూరు కాలువ దగ్గరలో ఎవరికీ అనుమానం రాకుండా దాచి పెడుతున్నారని చెప్పారు. ఆ తర్వాత గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్ రూపంలో ప్యాక్ చేసి, ఆ ప్యాకెట్ లను విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా 29వ తేదీన విజయవాడలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న రాచేటి శ్యాం ప్రసాద్,( గన్నవరం), గంజాయి ప్యాకెట్లను తలతోటి యతిష్ కు అమ్ముతుండగా పోలీసులు పట్టుకొన్నారని తెలిపారు. వారిని విచారించగా మరో ఐదుగురి పేర్లు చెప్పగా వారిని పట్టుకునేందుకు వెళ్లగా ఇద్దరు పారిపోయినట్లు వివరించారు. దొరికిన ఐదుగురు యువకులపై కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. ఐదు గురుని గన్నవరం కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ కు పంపడం జరిగిందన్నారు. అయితే తల్లిదండ్రులు వారి యొక్క పిల్లలు వ్యక్తిగత ప్రవర్తన పట్ల నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు.అంతే కాకుండా ఈ గంజాయి కేసులలో సంబంధం ఉన్న వ్యక్తులను వదిలిపెట్టమన్నారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీస్ అధికారులను, సిబ్బందిని అభినందించారు.

## విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** బచ్చుపేటలో శ్రీ వెంకట శివ సాయి మందిరం లో విగ్రహ ప్రతిష్ట జరిగి నేటికీ మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గురువారం స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. కార్తీక మాసం సంద ర్భంగా ఆలయంలో శివలింగాన్ని ప్రతిష్ట చేసి అభిషేకాలు నిర్వహించారు. ఈ ఆలయంలో ప్రతి గురువారం ఉదయం స్వామివారికి పాలాభిషేకం పూజలు, సాయంత్రం పల్లకి సేవ యధావిధిగా జరుగుతుందని ఆలయ నిర్వాహకులు తెలియజేశారు. ఆలయ వ్యవస్థాపకులు బొబ్బా పణి కృష్ణ ప్రసాద్ మూడు సం వత్సరాల క్రితం భక్తుల సహాయ సహకారాలతో ఈ గుడిని నిర్మించి విగ్రహాన్ని ప్రతిష్ట చేశారని ఆ రోజు నుంచి స్వామివారికి యధావిధిగా పూజలు అభిషేకా లు జరుగుతున్నాయని ప్రతి నెల రెండవ గురువారం స్వామి వారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు. వార్షికోత్సవం సందర్భంగా భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేలాది మంది భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

## దేవాదాయ శాఖ కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపిన శశికాంత్



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** సంచలనాత్మక నిర్ణయం తీసుకుని హైందవ సాంప్రదాయ పరిరక్షణకు విశేష కృషి చేస్తున్న దేవదాయ ధర్మదాయ శాఖ కమీషనర్ శ్రీరాము సత్యనారాయణ సేవలు ప్రశంసనీయమని మచిలీ పట్నం బచ్చుపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం స్థానాచార్యులు ముత్తేవి శ్రీనివాస శశికాంత్ అన్నారు. కమిషనర్ తీసుకున్న నిర్ణయం పట్ల అర్చకులు అందరి తరపున గురువారం ఒక ప్రకటనలో వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. హైందవ ధర్మ పరిరక్షణలో భాగంగా అన్నిదేవాలయాలలో శంకరజయంతి, రామానుజజయంతి, విఖనసజయంతి, మధ్వాచార్య జయంతులను విధిగా ఆలయ అధికారులు నిర్వహించాలనే నిర్ణయం ముదావహం అన్నారు. ప్రస్తుత పరిస్థితులలో ధర్మపరిరక్షణకోసం ఇలాంటి నిర్ణయాలు చాలా అవసరమన్నారు. ఈ నిర్ణయం తీసుకున్న కమీషనర్ కి దేవదాయ శాఖ మంత్రి కి ఈ విషయంలో కృషిచేసిన ధార్మిక మండలి అధ్యక్షులు డా.వేదాన్తం సత్యశ్రీనివాస అయ్యంగార్‌కి కృతజ్ఞతాభినందనలు తెలియజేశారు.

# సమాజానికి ఉపయోగపడేలా తయారవ్వాలి

## ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య హేమచంద్రరెడ్డి

## అట్టహాసంగా ప్రారంభమైన కృష్ణా తరంగ్ 2023



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు తాము సమాజానికి ఏ విధంగా ఉపయోగపడగలమో ఆలోచించాలని, అలా అలోచించిన విద్యార్థులే మంచి భవిష్యత్ ను ఆస్వాదిస్తారని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య హేమచంద్రరెడ్డి పేర్కొన్నారు. గురువారం కృష్ణా విశ్వవిద్యాలయంలో కృష్ణా తరంగ్ 2023 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కేవలం చదువుకోవడం వల్ల ఉద్యోగం చేయడానికి మాత్రమే మనిషి ఉపయోగపడతారు గానీ సంపూర్ణ వ్యక్తి గా రూపాంతరం చెందలేరన్నారు. విద్యార్థులు తమలో దాగి ఉన్న చెడు అలవాట్లు ను ధ్వంసం చేయకుండా మార్పు చెందిన మనిషి కాలేరని హితవు పలికారు. ఓటమి, సంక్షోభం,సంఘర్షణ అనేవి జీవితంలో భాగమేనని వాటి నుండి బయటకు వచ్చినప్పుడు విజయం వైపు వెళ్లగలమన్నారు. అద్దం మీద మురికి పడితే ముఖం ఎలా కనపడకుండా వుంటుందో మనలో కొన్ని కోరికలు తొలగించుకున్నప్పుడే భవిష్యత్తు వుంటుందన్నారు. ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి అధ్యక్షోపన్యాసం చేస్తూ నిర్ణయం తీసుకున్న పది రోజుల స్వల్ప సమయంలో కృష్ణా తరంగ్3023 ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల్లో ఐక్యత, స్నేహభావం పెంపొందించుకోవడం కోసం ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయి అని చెప్పారు. కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య డి సూర్యచంద్రరావు, రిజిస్ట్రార్ డా పి వీర బ్రహ్మచారి, కృష్ణా తరంగ్ 2023 కన్వీనర్ డా ఎం కోటేశ్వరరావు తదితరులు ప్రసంగించారు. తొలుత అతిథులు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సుందర కృష్ణా, విశ్వవిద్యాలయ సభ్యులు మాధవి, సుభాషిణి, దినేష్ లు పాల్గొనగా సభానంతరం అతిథులను సత్కరించారు. విద్యార్థుల కేరింతల నడుమ కృష్ణా తరంగ్ 2023 ప్రారంభిస్తున్నట్లు హేమచంద్రరెడ్డి ప్రకటించారు డా విజయ కుమారీ సభాపరిచేయం చేయగా డా శ్రావణి వందన సమర్పణ చేశారు.

## మూడేళ్ల చిన్నారికి ఏవోఐలో విజయవంతంగా చికిత్స



**గుంటూరు, మేజర్ న్యూస్:** విజయవాడలోని అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్ గుంటూరులో గ్రేడ్ 3 సీఎన్ఎస్ ట్యూమర్ అయిన అనాప్లాస్టిక్ ఎపెండిమోమాతో బాధపడుతున్న మూడేళ్ల చిన్నారికి విజయవంతంగా చికిత్స అందించింది. కేంద్ర నాడీ వ్యవస్థను అనాప్లాస్టిక్ ఎపెండిమోమా ప్రభావితం చేస్తుంది. ఈ చిన్నారి ఎంఆర్ఐ మెదడు పరీక్షలను చేసినప్పుడు, మెదడు వెనుక భాగంలో కణితిని గుర్తించారు. మెదడు, వెన్నుపాము లోపల సెరెబ్రోస్పానియల్ ఫ్లూయిడ్ యొక్క సంతులనం, ప్రసరణపై ప్రభావితం చేసే రీతిలో ఈ కణితి ఉందని గుర్తించారు. ఏవోఐలోని కన్సల్టెంట్ రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ కె. సుధాకర్ నేతృత్వంలోని వైద్య నిపుణుల బృందం, డాక్టర్ సాయిబాబు, అనస్థీషియాలజీ మద్దతుతో, జీజీహెచ్ ఎక్సిషన్ సర్జరీ నిర్వహించారు. హిస్టోపాథాలజీ ఎగ్జామినేషన్ అనాప్లాస్టిక్ ఎపెండిమోమా గ్రేడ్ 3ను నిర్ధారించింది. శస్త్రచికిత్స తర్వాత, మరొకసారి చేసిన మెదడు స్కాన్ తో ఈ కణితి ఏర్పడిన అసాధారణ ప్రాంతం చాలా వరకూ కుంచించుకుపోయిందని చూపించింది. ఈ చిన్నారి తల వెనుక కణజాలంలో కొంత ద్రవాన్ని కూడా గమనించారు. రేడియేషన్ థెరపీని అందించడంలో ఖచ్చితత్వానికి ప్రసిద్ధి చెందిన అత్యాధునిక హాల్సియోన్ లీనియర్ యాక్సిలరేటర్‌ను ఉపయోగించి, వైద్య నిపుణుల బృందం మెదడు కాండం, ఆప్టిక్ నర్వ్, టెంపోరల్ లోబ్ వంటి పరిసర కీలక అవయవాలకు ప్రమాదం లేకుండా లేకుండా, ఈ రేడియేషన్ ప్రభావానికి బహిర్గతం కాకుండా కణితి ప్రాంతాన్ని సమర్థవంతంగా లక్ష్యంగా చేసుకుని చికిత్స అందించారు. సంభావ్య న్యూరోకాగ్నిటివ్, ఎదుగుదలపై ప్రభావాలను తగ్గించడానికి పిల్లల వయస్సును పరిగణన లోకి తీసుకుంటే ఈ వ్యూహాత్మక విధానం చాలా కీలకమైనది.

## అవనిగడ్డ నుండి విజయవాడ కరకట్ట బస్సులు కొక్కిలిగడ్డ మీదుగా వెళ్ళేలా చూడాలి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** డయల్ యువర్ డి.ఎం కార్యక్రమంలో ప్రజలు, ప్రయాణికుల నుండి ముగ్గురు సమాచారం కోరినట్లు డిపో మేనేజర్ కె హనుమంతురావు తెలిపారు. గురువారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు గంట సేపు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించగా మోపిదేవి మండలం కొక్కిలిగడ్డ గ్రామానికి చెందిన కొక్కిలిగడ్డ శ్రీనివాసరావు గతంలో విజయవాడ వేళ్ళ కరకట్ట బస్సులు చల్లపల్లి కాకుండా కొక్కిలిగడ్డ, బొబ్బర్లంక మీదుగా వెళ్ళేవని ప్రస్తుతం వెళ్ళడం లేదని కోరడంతో గతంలో ప్రయాణికుల నుండి సరైన ఆదరణ లేక మోపిదేవి, చల్లపల్లి మీదుగా నడపడం జరుగుతుందని, మరొకసారి పరిశీలించి అవకాశాన్ని బట్టి ప్రయత్నిస్తామన్నారు. సాయంత్రం 5,6 గంటల మధ్యలో చల్లపల్లి నుండి విజయవాడ కరకట్టపై వెళ్ళే బస్సులు సమయం ప్రకారం రావడం లేదని దీనితో విజయవాడలో ట్రైన్ అందుకునేందుకు ఇబ్బందులు పడుతున్నామని చల్లపల్లికి చెందిన నీలకంఠం ప్రసాద్ సమాచారం ఇవ్వగా సిబ్బందికి, ఆన్ డ్యూటీ బస్ స్టాండ్ కంట్రోలర్‌కు తగు సూచనలు ఇచ్చి బస్సులు సమయానికి వేళ్ళే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చల్లపల్లికి వచ్చే విజయవాడ కరకట్ట బస్సులు పాగోలు అడ్డరోడ్డు వద్ద ఉన్న బ్రహ్మం ఆలయం వద్ద ఆపడం లేదని చల్లపల్లి కి చెందిన పి వీర శేఖర్‌రావు డిఎంని అడగగా సిబ్బందికి తగు సూచనలు ఇచ్చి విజయవాడ వెళ్ళేటప్పుడు, వచ్చేటప్పుడే ఆపే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## అనారోగ్య కారణాలను తెలుసుకుంటున్న అడ్డాడ ప్రసాద్



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు ఇటివల అనారోగ్యానికి గురికాగా, గురువారం నియోజకవర్గ సిపిఐ నాయకులు అడ్డాడ ప్రసాద్ రాయపూడి స్వగృహానికి వెళ్ళి అనారోగ్యంపై ఆరా తీసి వివరాలు తెలుసుకున్నారు. గతంలో ఎన్నో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఇరువురు ఉద్యమాల్లో పాల్గొని రాజకీయ గురువుగా రాయపూడి అడ్డాడ ప్రసాద్ ను ఎంచుకుని కార్యక్రమాలు నిర్వహించారని అటువంటి గురువు రాయపూడి ఆరోగ్య పరిస్దితి బాగోలేదని తెలుసుకుని వెంటనే రాయపూడి ఇంటికి వెళ్ళి పరామర్శించినట్లు అడ్డాడ ప్రసాద్ చెప్పారు. తనపై ఆప్యాయత ఇప్పటికి మర్చిపోలేనిదని మిత్రులు అడ్డాడ ప్రసాద్‌కు రాయపూడి ధన్యవాదాలు తెలిపారు.

# జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా గంగరాజు




**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** మొగల్రాజుపురం టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, సెంట్రల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ 62వ డివిజన్ కు చెందిన చీరబోయిన గంగురాజును గురువారం తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ కార్యదర్శిగా నియమిస్తూ, శాలువాతో సత్కరించి, నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోండా ఉమా మాట్లాడుతూ చీరబోయిన నిబద్ధత కలిగిన తెలుగుదేశం పార్టీ నాయకులని, బీసీ లకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని,నందమూరి తారక రామారావు ఉన్నప్పటి నుంచి కూడా బీసీలకు అన్ని రకాలుగా ప్రోత్సాహం ఇచ్చి, చట్టసభల్లో వారికి స్థానం కల్పించడమే కాకుండా, బీసీలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్ కల్పించినది మొట్టమొదటిసారి తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. బీసీలలో ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా వెనుకబడినటువంటి అన్ని కులాలను కూడా మొట్టమొదటి నుంచి ప్రోత్సహించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, బీసీలకు కోసం సప్లాన్ నిధులను పెట్టి,ఆ సప్లై నిధులు బీసీల ఆర్థిక అభివృద్ధి కోసం పని చేసిందని, బీసీలను మోసం చేసింది జగన్మోహన్ రెడ్డి వైసీపీ పార్టీ అని, 2019 నుండి బీసీ కార్పొరేషన్ నుంచి ఒక్క సబ్సిడీ రుణం కూడా లేదని, బీసీలకు కుల కార్పొరేషన్లు పెట్టి ఒక రూపాయి నిధులు కూడా ఇవ్వలేదని,బీసీలకు విదేశీ విద్యా విధానం కూడా లేదని,బీసీలకు స్కాలర్షిప్లు కూడా లేవని, బీసీలకు పెళ్లి కానుకలు కూడా లేవని అన్ని రకాలుగా తెలుగుదేశం ప్రభుత్వంలో ఇనోవా కార్లు ఇచ్చి, వారు ఆర్థికంగా నిలబడేటట్టు చేసామని పేర్కొన్నారు. సెంట్రల్ నియోజకవర్గం కి చెందిన చీర బోయిన గంగు రాజు గతంలో 62వ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా చేశారని,వీరికి సముచిత స్థానం ఇవ్వటం కోసం, సీనియర్ నాయకులు అయినటువంటి పేరుని ఈరోజు ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తా ఉన్నామని, కచ్చితంగా బీసీలకు రానున్న రోజుల్లో వెన్నుదన్నుగా ఉండేది ఒక్క తెలుగుదేశం పార్టీ అని బోండా ఉమాఅన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు,ఘంటా కృష్ణమోహన్, దాసరి కనకారావు, పైడి శ్రీను,సర్వేపల్లి ఆమర్నాథ్ గౌడ్, బెజ్జం జయ పాల్, తొట్టెంపూడి ఉదయ్ శంకర్,ఒర్సు రవనమ్మ,చొప్పర వరలక్ష్మి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలే జగనన్నను గెలిపిస్తాయనీ ఆశిస్తున్నాం






**నందివాడ,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ కి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం పోలుకొండ ఎంపీటీసీ పిట్టా విశ్రాంతమ్మ, కోఆప్షన్ సభ్యులు నున్నా చిట్టిబాబు, వైసీపీ సీనియర్ నాయకులు నందివాడ ఎంపీపీ పేయ్యల ఆదాం ఆధ్వర్యంలో గురువారం పోలోకొండ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యంపిపీ ఆదాం మాట్లాడుతూ ప్రత్యక్ష,పరోక్ష నగదు బదిలీల ద్వారా 4,69,459 వేల మంది లబ్ధిదారులకు 11కోట్ల24 లక్షల50వేల19 రూపాయలు లబ్ధి చేకూరిందని, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా మరొక 3 కోట్ల 72 లక్షలు 84 వేల 476 రూపాయలతో మొత్తం కలిపి సుమారు 14 కోట్ల 97లక్షల 34 వేల 495 రూపాయల లబ్ధి చేకూరిందనీ ఎంపీపీ ఆదాం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల నాయకులు కందుల నాగ రాజు,గూడపాటి వెంకటేశ్వరరావు, గంటా అబ్రహం,శంకరపాడు వైసీపీ నాయకులు చింతగుంట తాతబ్బాయ్, తోట సతీష్, ఆల సాంబశివరావు,పిట్టా ప్రసన్న కుమార్,సచివాలయం కన్వీనర్ యం. నాగబూషణం, మండలంలో గల వివిధ ప్రజాప్రతినిధులు,మండల అధికారులు, నందివాడ ఎంపిడిఓ విఎస్ నాగేశ్వరరావు, ఇఓపిఆర్డి శ్రీనివాసరావు, పంచాయితీ సెక్రటరీ పి.రవి కుమార్, సచివాలయం సిబ్బంది, పంచాయతి సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది, గ్రామ వాలంటీర్స్,గృహ సారథులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంగీత సాహిత్యాలతో తత్వజ్ఞానాన్ని అందించిన కనకదాస జీవితం ఆదర్శప్రాయం



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, నవంబర్ 30, మేజర్ న్యూస్ :** సమాజంలోని ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా సంగీత సాహిత్యాలతో అనుసంధానం చేసి తత్వజ్ఞానాన్ని అందించేందుకు ఎంతో కృషిచేసిన కన్నడ కవి, సంగీతకారుడు, స్వరకర్త కనకదాస జీవితం ఆదర్శప్రాయమని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. గురువారం కనకదాస జయంతి సందర్భంగా జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ డిల్లీరావు.. కనకదాస చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కన్నడ కురుబ కుటుంబంలో జన్మించిన కనకదాస విద్య ద్వారా జ్ఞానాన్ని సముపార్జించి సమాజాన్ని అన్ని కోణాల్లో సూక్ష్మ పరిశీలన చేసి, అర్థం చేసుకొని నల చరిత్ర, హరిభక్తిసార, నృసింహస్తవ, రామధ్యానచరితే, మోహన తరంగిణి తదితర రచనలు చేసి సమాజానికి దశదిశ చూపారని.. ఆయన మనకు అందించిన జ్ఞానాన్ని వారసత్వ సంపదను మన ముందు తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని కలెక్టర్ డిల్లీరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి, ఇన్ఛార్జ్ బీసీ సంక్షేమ అధికారి ఎం.రుక్మాంగదయ్య, సహాయ బీసీ సంక్షేమ అధికారి హరిబాబు, సూపరింటెండెంట్ రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.



## సామూహిక ఇరుముళ్ళలో వెనిగండ్ల రాము

**నందివాడ మేజర్ న్యూస్:** నందివాడ మండలం పోలుకొండ గ్రామశివాలయంలో గురువారం అయ్యప్ప స్వాముల సామూహిక ఇరుముళ్ళ కార్యక్రమంలో గుడివాడ తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము పాల్గొన్నారు. అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిచారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ పోలుకొండ ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో తులతూగాలని స్వామివారిని కోరుకున్నట్లు రాము వెల్లడించారు. అనంతరం అయ్యప్ప స్వాముల కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు చేసి ఇరుముళ్ళ నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో టిడిపి నాయకులు తమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి,ఉప్పల వెంకటేశ్వరరావు, ఆరేకపూడి రామశాస్త్రి,బొర్రా సత్యనారాయణ,కోనేరు రవికుమార్, గుత్తికొండ నాని ఇతర నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## బస్సు యాత్రకు వేలాదిగా తరలిరండి

### ఎమ్మెల్సీ అరుణ్ కుమార్



నందిగామ, నవంబర్ 30, మేజర్ న్యూస:పెద్దాపురం గ్రామంలో "వీరులపాడు మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ" ముఖ్య నాయకులతో బస్సు యాత్రపై సన్నాహక సమావేశం డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఆత్మగౌరవాన్ని ప్రతిభంబించేలా సాధికార బస్సు యాత్ర నిర్వహిస్తాం అన్నారు. నందిగామలో డిసెంబర్ 5 న నిర్వహించనున్న సామాజిక సాధికార బస్సు యాత్రలి కు ప్రతి గ్రామంలో ప్రజలను ఇంటికి వెళ్లి ఆహ్వానించండి. రాజ్యాధికారంలో బడుగు, బలహీన, అట్టడుగు, వెనకబడిన వర్గాలకు పెద్దపేట వేస్తూ 51% శాతం పదవులను వారికే కేటాయించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకే దక్కింది. వారికి ఉన్నత అవకాశాలు కల్పించి, గౌరవ స్థానంలో నిలిపిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు డిసెంబర్ 5 న జరగబోయే సామాజిక సాధికార యాత్రకు పెద్ద సంఖ్యలో తరలి రావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం చేసి మరొకరికి ప్రాణదానం చేయాలి






**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అవనిగడ్డ శాఖ ఆధ్వ ర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. గురువారం రెడ్‌క్రాస్ సొసైటీ కార్యా లయంలో రెడ్‌క్రాస్ సొసైటీ అవనిగడ్డ శాఖ చైర్మన్ వంగర శేషగిరిరావు ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని తహశీల్దార్ ఎల్ శివరామకృష్ణ ప్రా రంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి సిద్ధంగా ఉండా లని రక్తదానం చేయడం వల్ల ప్రజల్లో ఉన్న అపోహలను విడనాడాలని ప్రతి ఒక్కరు రక్తదానం చేసి మరొకరికి ప్రాణదానం చేయాలన్నారు. డాక్టర్ పట్టాభి రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ డి హనుమంతయ్య, సాంకేతిక సిబ్బంది ద్వారా 30 మంది వద్ద నుండి రక్తం సేకరణ చేశారు. రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ వం గర శేషగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం పారిశ్రామిక వేత్త బొం డాడ రాఘవేంద్రరావు సహకారంతో ఈ శిబిరం నిర్వహించినట్లు శేషగిరిరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ రెడ్ క్రాస్ సొసైటీ జీవితకాల సభ్యులు తుంగల వెంకట గిరి, గరికిపాటి హరిప్రసాద్, దుడ్డు కృష్ణారావు, కోడూరు శ్రీనివాసరావు, పక్కెర్ల కృష్ణ, అన్నపరెడ్డి వీరకుమారి పలువురు పాల్గొన్నారు.

# మంచి చేస్తున్న ప్రభుత్వం మళ్ళీ రావాలి

## ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు

**నందిగామ, నవంబర్ 30, మేజర్ న్యూస్:** పట్టణంలోని అనాసాగరం 19 వ వార్డులో గ్రామంలో "గడపగడపకు -మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా గురువారం గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్ లెట్ లను శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రజలకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాలుగున్నరేళ్లలో నందిగామ నియోజకవర్గ చరిత్రలో కనీ విని ఎరుగని అభివృద్ధి జరిగిందని తెలిపారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలోని 175 స్థానాల్లో గెలుపు సాధించాలన్నదే ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యం అన్నారు. సీఎం జగన్ అధికారంలోకి వచ్చాక చేసిన, చేస్తున్న మంచిని ప్రజలకు వివరించడానికే ప్రతి గడపకు వెళ్తున్నామని చెప్పారు. తెలుగుదేశం పార్టీ కేవలం దుష్ప్రచారాలు మాత్రమే నమ్ముకుందని, గత ప్రభుత్వంలో చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలు మర్చిపోలేదన్నారు. కానీ జగన్ ఇచ్చిన మాటకు కట్టుబడి కరోనా కష్టకాలంలోనూ ప్రజలకు చెప్పిన ప్రతి హామీని అమలు చేస్తూ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించారని కొనియాడారు.



ప్రజలకు మంచి చేసిన ప్రభుత్వాన్ని సీఎం జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.



## సీసీఐ ద్వారా 380 పత్తి బోరాలు కొనుగోలు

**కంచికచర్ల మేజర్ న్యూస్:** స్థానిక మార్కెట్ యార్డులో గురువారం సిసిఐ ద్వా రా 380 పత్తి బోరాలు కొనుగోలు జరిగాయి. ఈ పత్తి కొనుగోలును విజయ వాడ వ్యవసాయ జాయింట్ డైరెక్టర్ కె శ్రీనివాసరావు పరిశీలించారు 15 మంది రైతులు వద్ద కొనుగోలు జరిగిన పత్తి అత్యధిక ధర 7020 అత్యల్ప ధర 6664 సగటున 6945 లభించినట్లు ఏఎంసి కార్యదర్శి తెలిపారు.

## విగ్రహాల తొలగింపు పై అఖిలపక్ష సమావేశం




**నందిగామ, నవంబర్ 30, మేజర్ న్యూస్:** పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం మున్సిపల్ కమిషనర్ జయరాం ఆధ్వర్యంలో కలెక్టర్, జిల్లా మేజి స్ట్రేట్, యన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ వారి ఉత్తర్వులు అనుసరించి సదరు గాంధీ సెంటర్ లోని విగ్రహములను తొలగింపు పై సమావేశం నిర్వహిం చారు. తొలగించిన తర్వాత ఎక్కడ ఏర్పాటు చేయాలి అను అంశముపై అన్ని రాజకీయ పార్టీల సభ్యులతో, ఎన్జీవోస్ సభ్యులతో, విద్యాసంస్థల అధినేతలతో అఖిలపక్ష సమావేశము ఏర్పాటు చేశారు. సమావేశములో హాజరైన సభ్యుల లో మెజార్టీ సభ్యులు ఎక్కువ మొత్తములో ఇప్పుడు ఉన్నటువంటి స్థానములో ఉంచడమే సబబు అని వారి యొక్క అభిప్రాయము తెలిపారు.

## జగనన్నతోనే సామాజిక న్యాయం

### ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండలంలోని వెల్లటూరు సచివాలయం -1 పరిధిలో నిర్వహించిన చేసిన పల్లెకు పోదాం, వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా జి.కొండూరు మండల ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ పాల్గొని స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులతో కలిసి ప్రభుత్వం ద్వారా గ్రామానికి చేకూర్చిన లబ్ది వివరాల బోర్డును ప్రజాప్రతినిధులు, నాయ కులతో కలిసి ప్రారంభోత్సవం జరిగింది. ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుప తమ్మ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా అధికారం చేపట్టిన నాటి నుండి మంత్రి వర్గం దగ్గర నుండి పంచాయతీల వరకు సామాజిక న్యాయం అమలు చేస్తూ,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తూ, అన్ని రంగాల్లో మహిళలకు సమూచిత స్థానం కల్పించి, పరిపాలనను గడప వద్దకే చేర్చిన ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డి కే చెందుతుందని తెలిపారు. మనం అందరం ఆయనకి అండగా ఉండాలని తెలిపారుఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు మందా జక్రదరరావు,సర్పంచ్ వేల్పూరి సుజానమ్మ, మండల సచివాలయ కన్వీనర్ కాజా బ్రహ్మయ్య కే డి సి సి బ్యాంక్ జిల్లా డైరెక్టర్ రవీంద్ర రాణా, గ్రామ పార్టీ అధ్యక్షులు అభి దెగ్గ్నే మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాదు ఆంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ మారసి కోటయ్య, పసుపులేటి రమేష్, మరియన్న ఈవో పి ఆర్ డి భారతి, పంచాయతీ కార్యదర్శి బసవలింగేశ్వర రావు, వార్డ్ మెంబెర్స్, నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



## విద్యార్థులకు క్రీడా వస్తువులు అందజేత

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డ 2 ఎం.పి.టి.సి సభ్యురాలు గోళ్ళ కృష్ణకుమారి 5 వేల రూపాయల విలువ గల క్రీడల మెటీరియల్‌ను ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు జి.ఎన్.వి. గోపాలరా వుకు అందచేశారు. గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో అవనిగడ్డ సబ్‌జోన్ వ్యాయామ ఉపాధ్యాయ సంఘ అధ్యక్షు లు కోసూరు పూర్ణచంద్రరావు ద్వారా గోపాల్‌కు అందచేయగా పాఠశాల పిడిలు శ్రీకాంత్ బాణప్రకాష్‌లతో పాటు పలు ఉపాధ్యాయులు పాల్గొని గోళ్ళ కృష్ణకుమారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జి.ఎన్.వి గోపాల్ మాట్లాడుతూ దాతలు అందిస్తున్న సహకారాన్ని విద్యార్థులు అందిపుచ్చుకుని క్రీడలలో మంచి ప్రతిభ కనబరచి రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో దివిసీమ సత్తా చాటాలన్నారు.

## దళిత శంఖారావంలో తంగిరాల సౌమ్య



**నందిగామ, నవంబర్ 30, మేజర్ న్యూస్:** బెంజి సర్కిల్ లారీ ఓనర్స్ అసో సియేషన్ హాలులో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన దళిత శంఖారావంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు.రాష్ట్రంలో నిత్యం దళితులపై జరుగుతున్న దాడులు, హత్యలు, హత్యాచారాలు ధమనకాండలకు, దళిత వ్యతిరేఖ నిర్ణయాలకు నిరసనగా తలపెట్టిన ఉమ్మడి కృష్ణ జిల్లా దళిత శంఖారావం నిర్వహించినట్లు సౌమ్య ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న, టిడిపి నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్పందనలో జవ్వాజి సాఫ్ట్ టెక్ చైర్మన్ వివాహ వార్షికోత్సవం




**గన్నవరం, నవంబర్ 30, మేజర్ న్యూస్ :** దగ్నవరం మండలం దావాజిగూడెంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో స్పందన మానసిక వికాస కేంద్రం లో గురువారం జవ్వాజి సాఫ్ట్ టెక్ చైర్మన్ కృష్ణ జవ్వాజి,రాణి పుణ్య దంపతులు 30 వ వివాహ వార్షికోత్సవం జరిగింది. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్, కృష్ణా జిల్లా దివ్యాంగుల హక్కుల పరిరక్షణ అడ్వైజరీ కమిటీ బోర్డు మెంబర్ సంకాబ త్తుల వెంకట్ మాట్లాడుతూ జవ్వాజి సాఫ్ట్ టెక్ చైర్మన్ కృష్ణ స్వయం కృషితో జర్మనీ లో ఉన్నతమైన స్థాయికి ఎదిగి ఎంతో మంది భారతదేశంలో ఉన్న యువతకు ఆదర్శంగా నిలిచారని ఆయన అన్నారు. కృష్ణ జవ్వాజి, రాణి జవ్వాజి పుణ్య దంపతులు 30వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా వెంకట్ శుభాకాంక్షలు తెలిపారు. కృష్ణ జవ్వాజి విదేశాలు వెళ్ళినప్పటికి సొంత గడ్డను మరిచిపోకుండా నిరం తరం సేవాకార్యక్రమాలు చేసిన ఘనత చెందుతుందని, దేవాలయాలకు, స్వచ్ఛంద సంస్థలకు ఎంతో దాతృత్వంతో సహాయం చేసిన హృదయం జవ్వాజి వారిదని వెంకట్ అన్నారు. గతంలో స్పందన మానసిక వికాస కేంద్రానికి రవాణా నిమిత్తం ఇబ్బందులు ఉన్నాయని జవ్వాజి దృష్టికి తెరవడంతో వెంటనే ఎంతో విశాలమైన హృదయం తో వాహనం ఇవ్వడం జరిగిందని, నిరంతరం స్పందన నకు తోడ్పాటు అందిస్తున్న జివ్వాజి సాఫ్ట్ టెక్ చైర్మన్ కృష్ణ జవ్వాజి కి వెంకట్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జర్మనీ లో భారతీయ యువతకు శిక్షణతో పాటుగా ఉపాధి కల్పిస్తున్న జవ్వాజి సం స్థ అని, జవ్వాజి సంస్థ దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి సాధించాలని, హె ల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ వంటి సంస్థలకు మరింత తోడ్పాటు అందించాలని వెంకట్ ఆకాంక్షించారు. అనంతరం స్పందన బాలలకు అన్నదానం తో పాటుగా స్వీట్లు, పండ్లు పంపిణీ చెయ్యడం జరిగింది. జవ్వాజి సాఫ్ట్ టెక్ చైర్మన్ కృష్ణ జవ్వాజికి సంస్థ సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ ధన్యవాదాలు తెలిపారు.

## రేపే మహా సుదర్శన యాగం

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** కార్తీక మాసం బహుళ పంచమిని పురస్కరించుకుని గీతామందిరంలో డిసెంబర్ 2 వ తేది శనివారం మహా సుదర్శన యాగం ఆలయ అర్చకులు దివి నరసింహామూర్తి బ్రహ్మోత్తంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ యర్రంశెట్టి శ్రీహరిబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 8 గంటలకు స్వామి వార్లకు పంచామృతాభిషేకాలు, విశేష పూజలు, స్వర్ణపుష్పాలతో అర్చనలు జరుగుతాయన్నారు. అనంతరం మహా సుదర్శన యాగం, శ్రీలక్ష్మీ ఆయగ్రీవ నక్షత్ర నవగ్రహ హోమాలు, పూర్ణాహుతి జరుగుతాయని తదనంతరం యజ్ఞ కర్తలకు మహాదాశీవచనం, తీర్థప్రసాదాలు, తదియాధారణ కార్యక్రమాల్లో యావన్ మంది భక్తులు పాల్గొని యాగ దర్శనంతో యజ్ఞ ప్రదక్షణ చేసి తీర్థప్రసాదాలను స్వీకరించి స్వామి వారి దివ్యకృపాకటాక్షాలు పొందాలన్నారు. మరిన్ని వివరాలకు ఆలయ అర్చకులు దివి నరసింహామూర్తి సెల్ నెంబర్ 9247438804 ను సంప్రదించాలన్నారు.

## 3న ఎన్ఎంఎంఎస్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

### ఎన్టీఆర్ జిల్లా డీఈవో సీవీ రేణుక

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, నవంబర్ 30, మేజర్ న్యూస్ :** 2023-24 సంవత్సరానికి సంబంధించి నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్స్ స్కీమ్ (ఎన్ఎంఎంఎస్) పరీక్ష ఈ నెల 3వ తేదీన జరగనుందని.. పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లను పూర్తిచేసినట్లు ఎన్టీఆర్ జిల్లా డీఈవో సీవీ రేణుక గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష జరగనుందన్నారు. జిల్లాలో జెడ్పీ హైస్కూల్ (నందిగామ), శ్రీవిద్యా హైస్కూల్ (రైతుపేట, నందిగామ), శ్రీచైతన్య హైస్కూల్ (రైతుపేట, నందిగామ), నారాయణ ఈఎం హైస్కూల్ (రైతుపేట, నందిగామ), రవీంద్రభారతి ఈఎం హైస్కూల్ (నందిగామ), జెడ్పీ గర్ల్స్ హైస్కూల్ (నడిమి, తిరువూరు), గవర్నమెంటు హైస్కూల్ (తిరువూరు), శ్రీనిధి టెక్నో హైస్కూల్ (తిరువూరు), కేబీసీ జెడ్పీ బాలుర హైస్కూల్ (పటమట, విజయవాడ), కేవిఎస్ఆర్‌జెడ్పీ గర్ల్స్ హైస్కూల్ (పటమటలంక, విజయవాడ), బీఎస్ఆర్‌కేఎంసీ హైస్కూల్ (ఎంజీ పురం, విజయవాడ), ఏకేటీపీఎంసీ హైస్కూల్ (ఎస్ఎన్ పురం, విజయవాడ), ఎంకే బైగ్ మెక్ ఎంసీ హైస్కూల్ (ఏఎస్‌నగర్, విజయవాడ), గాంధీజీ ఎంపీఎల్ హైస్కూల్ (వన్‌టౌన్, విజయవాడ), బిషప్ అజరయ్య హైస్కూల్ (విజయవాడ)లో పరీక్ష జరగనున్నట్లు డీఈవో రేణుక వెల్లడించారు.

## పాత ఎలక్ట్రానిక్ సామాన్లు 9న బహిరంగ వేలం

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, నవంబర్ 30, మేజర్ న్యూస్ :**విజయవాడ గాంధీ నగర్‌లోని జిల్లా కారాగారంలో నిరుపయోగంగా ఉన్న పాత ఎలక్ట్రానిక్ సామాన్లు డిసెంబర్ 9వ తేదిన బహిరంగ వేలం వేయనున్నట్లు కార్మాగార పర్యవేక్షణ అధికారి హంసపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. కారాగారానికి చెందిన పాతవి రెండు టైర్స్ (టాటా ఇన్నోవా) ఒక బ్యాటరి (టాటా ఇన్నోవా)ను బహిరంగ వేలం వేయుటకు నిర్ణయించడం జరిగిందన్నారు. వేలంలో పాల్గొనుటకు ఆసక్తిగల వాటాదారులు 500 రూపాయల ధరావత్తు సొమ్మును చెల్లించి బహిరంగ వేలంలో పాల్గొన వచ్చునన్నారు. ఎక్కువ మొత్తానికి పాడుకుని నెగ్గిన పాటదారుడు మొత్తం సొమ్మును 18 శాతం జి.ఎస్.టితో కలిపి చెల్లించి వస్తువులను స్వాధీనపరచుకోవచ్చున్నారు. బహిరంగ వేలంలో నెగ్గని పాటదారులకు తరువాత సొమ్ము తిరిగి చెల్లిస్తామన్నారు. వేలానికి సంబంధించి ఇతర వివరాలకు 94946 32700, ల్యాండ్ లైన్ నెంబర్ 0866-2574236లో సంప్రదించాలని పర్యవేక్షణ అధికారి హంసపాల్ ఆ పకటనలో తెలిపారు.

## ప్రజలకు ఇబ్బంది లేకుండా త్వరగా రోడ్లను పూర్తి చేయండి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరగా రోడ్లను పూర్తి చేయండి అని నగరపాలక సంస్థ కమి షనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కాంట్రాక్టర్లతో తమ చాంబర్లో నిర్వహించిన సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ కాంట్రాక్టర్లతో మాట్లా డుతూ రోడ్లను సకాలంలో పూర్తి చేయాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని, కాంట్రాక్టర్లకు అప్పచెప్పిన పనులు విధుల ప్రకారం నిర్వహించాలని, పనులను త్వరతగతిన పూర్తి చేసి గడువులోపు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. రోడ్లు, పేవర్ బ్లాగ్స్ తో ఉన్న ఫుట్పాత్లు ఎక్కడైతే బాలేవో అవన్నీ సరి చేయాలని, సరి చేసేట ప్పుడు భవిష్యత్తులో ఎటువంటి సమస్య రాకుండా ఉండేటట్టు చూసుకోవాలని, నిర్మాణ పనులు చేసేటప్పుడు ఎక్కడా చెత్త వేయకుండా చూసుకోవాలని, పనుల అయిపోయిన తరవాత మెటీరియల్ తీసేసి పరిశుభ్రంగా ఉంచాలని. నగరాభివృద్ధికి కాంట్రాక్టర్ల పాత్ర ఎక్కువ ఉంటుంది కాబట్టి, కాం ట్రాక్టర్లు వాళ్లు పని చేయించుకునే పని వారితో సక్రమంగా, సకాలంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా నాణ్యత ప్రమాణాలతో చేయాలని కమిషనర్ అన్నారు.

# అసిస్టెంట్ కమిషనర్ పదవీ విరమణ







**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థలో వివిధ క్యాడర్లలో 40 సంవత్సరాలుగా పనిచేయుచు, నేడు సర్కిల్ -3లో అసిస్టెంట్ కమీషనర్ గా పదవీ విరమణ చేయుచున్న యమ్, రాజకుమార్‌కి ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. సదరు కార్యక్రమం మునకు డిప్యూటీ కమీషనర్ కుమారి. డి. వెంకట లక్ష్మి, జోనల్ కమీషనర్ యమ్. కృష్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిప్యూటీ సిటీ ప్లానర్ జూబిన్, రిటైర్డ్ అసిస్టెంట్ కమీషనర్ సాంబశివరావు పాల్గొన్నారు. సదరు కార్యక్రమనకు అసోసియేషన్ సభ్యులు టి. నాగేశ్వరావు, జి.ప్రకాష్ సాగర్, బి. ఉదయ్ భాస్కర్, పి.మధుసూదానరావు, మారుతీరావు, శ్యాంసురేంద్రబాబు,బిల్ కలెక్టర్స్, రెవిన్యూ ఇన్స్పెక్టర్స్, ఇండోర్ సిబ్బంది, సచివాలయ సీక్రెటరీస్ పాల్గొన్నారు. విజయవాడ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో వాట్ స్పెషల్ సెల్లో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న నాగ దుర్గ గురువారం అనగా నవంబర్ 30 2023న స్వచ్ఛంద పదవి విరమణ ఇచ్చారు ఏప్రిల్ 27 1988న రికార్డు అసిస్టెంట్ గా తమ సేవలు అందించి తదుపరి బిల్ కలెక్టర్ గా అవుట్ డోర్ లో ఫీల్డ్ వర్క్ చేసి ప్రజలకు తమ వంతు సేవలు అందించారు. 2019 లో పదోన్నతి పొంది 89 సచివాలయంలో అడ్మిన్ సెక్రెటరీ గా విశిష్ట సేవలు అందించి కార్పొరేషన్‌లో పలు విభాగాల్లో తన సేవలు అందించి, అధికారుల మన్నెలను పొందారు. 2021 జూనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి పొంది సర్కిల్ 3 రెవెన్యూ ఇన్స్పెక్టర్ గౌతమ సేవలను అందించారు. విజయవాడ నగరపాలక సంస్థలో 35 సంవత్సరాల సుదీర్ఘ సేవలు అందించిన నాగ దుర్గ నవంబర్ 30 2023న స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్నారు అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్స్ కె వీ సత్యవతి నగరపాలక సంస్థ సిబ్బంది పలు విభాగాల సూపరిండెంట్లు సీనియర్ అసిస్టెంట్లు జూనియర్ ఇంటర్ అసిస్టెంట్లు కింద స్థాయి ఉద్యోగులు సన్మానం చేసి ఆవిడ సర్వీస్ లో అందించిన సేవలను అభినందించారు

## 3న జిల్లా స్థాయి విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, నవంబర్ 30, మేజర్ న్యూస్ :**డిసెంబర్ 3వ తేదిన జిల్లా స్థాయి విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్నట్లు విభిన్న ప్రతిభావంతుల హిజ్రాల, వయో వృద్దుల సహాయ సంచాలకులు వి. కామ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని డిసెంబర్ 3వ తేదిన కృష్ణా, ఎన్టిఆర్ జిల్లాలకు సంబంధించి జిల్లా స్థాయి విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులు, జిల్లా స్థాయి ఉన్నతాధికారులు పాల్గొనడం జరుగుతుందన్నారు. జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులు, స్వచ్ఛంద సంస్థల ద్వారా ప్రత్యేక పాఠశాలలో చదువుతున్న దివ్యాంగులు, విభిన్న ప్రతిభావంతులకై పనిచేస్తున్న వివిధ సంఘాలు కార్యక్రమంలో పాల్గొన్ని విజయవంతం చేయాలని విభిన్న ప్రతిభావంతుల హిజ్రాల, వయో వృద్దుల సహాయ సంచాలకులు వి. కామ రాజు ఆ ప్రకటనలో కోరారు.

## పున్నారావు పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించిన కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** పోతేపల్లి గ్రామంలో ఉదయం హార్ట్ ఎటాక్ తో చనిపోయిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త బొర్రా పున్నారావుని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువస్తే, కేవలం కుటుంబాన్ని ఇబ్బంది పెట్టాలని ఉద్దేశంతో డాక్టర్ నిర్లక్ష్యంతో పోస్టుమార్టం చేయాలని సూచించారు. సమాచారం అందుకున్న మాజీ మంత్రి పొలిట్ బ్యూరో సభ్యులు, మచిలీపట్నం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి కొల్లు రవీంద్ర ఆస్పత్రికి చేరుకొని అధికారులతో, డాక్టర్లతో, పోలీసులతో మాట్లాడి దగ్గరుండి బాడీని కుటుంబ సభ్యులకు అప్పజెప్పేంతవరకు ఆసుపత్రిలోనే సుమారు 3 గంటల పాటు వేచి ఉండి అన్ని తానే చూసుకున్నారు. తదుపరి పోతేపల్లి గ్రామంలో వారి స్వగృహానికి వెళ్లి మరణించిన బొర్రా పున్నారావు పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## మళ్లీ మళ్లీ మోసం చేసే యాత్ర

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్టణంలో వైసీపీ చేసిన సామజిక బస్సు యాత్రను బీసీలను మళ్లీ మళ్లీ మోసం చేసే యాత్ర అని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ఎద్దేవా చేసారు. మచిలీపట్టణం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొల్లు రవీంద్ర మాట్లాడుతూ బస్సు యాత్రలో వైసీపీ బీసీ ఎస్సీ మైనారిటీ నాయకులను పేర్ని నాని తీవ్రంగా అవమానించారు, కనీసం వారిని పట్టించుకోకుండా అంటి ముట్టనట్టు వ్యవహరించారు దీనిని బట్టే బీసీ ఎస్సి ఎస్టీ మైనారిటీల పరిస్థితి ఎలావుందో తెలిసిపోతుందన్నారు. అంతే కాదు నియోజకవర్గంలో కూడా మేయర్ గా బీసీ మోకా వెంకటేశ్వరమ్మ అవకాశం ఇచ్చి ఏ ఒక్క రోజు ఆమెను పనిచేయకుండా తండ్రి కొడుకులే అధికారాన్ని చెలాయించారన్నారు. మచిలీపట్నానికి ఎన్ని నిధులు తెచ్చారు, ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసారో చెప్పే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. తెలుగు దేశం ప్రభుత్వంలో 13,14 ఫైనాన్స్ నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తే ఈ ప్రభుత్వంలో ఒక రూపాయి నిధులు తీసుకురాకుండా బందరులో అభివృద్ధిని చంపేశారన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలపై మాట్లాడుతున్న మీరు గత 4 సంవత్సరాలలో ఒక్క రూపాయి అయినా బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ కార్పొరేషన్ నిధులు ఇచ్చారా అన్నారు. మీ ఆటలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ల వద్ద సాగవు, రాబోవు ఎన్నికల్లో మీకు తగిన బుద్ధి చెప్పడానికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ లు సిద్ధంగా వున్నారు అని కొల్లు రవీంద్ర స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లంకె నారాయణ ప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ, పట్టన అధ్యక్షులు ఇలియాస్ పాషా, బీసీ అధ్యక్షులు ఇలియాస్ పాషా, మైనారిటీ అధ్యక్షులు ఫిరోజ్, మాజీ ఎస్సి అధ్యక్షులు యువరాజు , బీసీ రాష్ట్ర నాయకులూ ఉకంటి రాంబాబు, మాజీ కౌన్సిలర్ బొద్దు శ్రీను పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 73 మందికి జరిమానా

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి యన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమీషనర్ క్రాంతి రాణా టాటా వారి ఆదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనాలు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో గురువారం 1వ, 2వ, 4వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం 73 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను సంబంధిత న్యాయస్థానాలలో ప్రవేశపెట్టగా, ఆయా గౌరవ న్యాయమూర్తులు 73 మంది వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.10,000లు జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేశారు. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా తెలియజేశారు.

# సీఎం జగన్ గెలుపు.. పేదల గెలుపు





(మొదటిపేజీ తరువాయి)

నిర్మం అన్నారు. సెప్టెంబర్ నెలలో రాజమంత్రి జైలులో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు అరెస్టుతో ఆగిన గుండె కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ ఒక్కొక్కరికి 3 లక్షల రూపాయలు ఇస్తున్నట్లు ప్రకటించి రాష్ట్ర వ్యాప్తంగా 150 మంది మరణిస్తే కేవలం ముగ్గురికి మాత్రమే ఒక్కొక్కరికి 3 లక్షల రూపాయల చొప్పున అందచేసి చంద్రబాబు నాయుడుకు హై కోర్టు బెయిల్ ఇవ్వగానే మిగిలిన మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించడం కూడా లేదన్న విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు.

ఇంటింటికి తిరుగుతూ ప్రజలు తెలియ చేస్తున్న సమస్యలను కొన్ని అక్కడికక్కడే పరిష్కరిస్తూ జగన్‌మోహన్‌రెడ్డి గెలుపు పేదల గెలుపు అని మరో సారి జగన్‌మోహన్‌రెడ్డికి అధికారం ఇస్తే పేదలకు మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రామ కోటిపురం సర్పంచ్ ముడిమి లక్ష్మీ తిరుపతమ్మ, యువనాయకుడు సింహాద్రి వికాస్, సర్పంచ్ గౌరుముచ్చు ఉమా, ఎం.పి.పి తుంగల సుమతీ దేవి, జెడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీనారాయణ, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మాజీ ఉపసర్పంచ్ గాజుల జయగో పాల్, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాషా, మండల ఉపాధ్యక్షులు దిడ్ల వెంకటేశ్వరరావు ( కిరణ్), రామచంద్రాపురం సర్పంచ్ వాకా రమేష్, వేకనూరు గ్రామ పార్టీ అధ్యక్షులు తుంగల వేణుగోపాలకృష్ణ, పులిగడ్డ ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, ఎం.పి.డి.ఓ ఎం మరియాదేవి, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు లతో పాటు పెద్ద ఎత్తున ఆ పార్టీ నేతలు, అభిమానులు పాల్గొన్నారు.

## సబ్‌ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నియామకాలపై హైకోర్టు కీలక ఉత్తర్వులు

**విజయవాడ,మేజర్ న్యూస్ :** ఏపీలోని సబ్‌ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నియామకాలపై హైకోర్టు కీలక ఉత్తర్వులు ఇచ్చింది. అభ్యర్థుల ఎత్తు కొలిచే విషయంలో అన్యాయం జరిగిందంటూ అభ్యర్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. గతంలో రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్‌గా పని చేసిన వ్యక్తిని కూడా ఎత్తు సరిపోలేదంటూ తిరస్కరించారని పిటీషనర్ తరపు న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ ప్రమాణ పత్రం దాఖలు చేశారు. గతంలో అభ్యర్థులందరి ఎత్తు తన సమక్షంలోనే తీసుకుంటామంటూ హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా పిటీషనర్లందరూ సిద్ధంగా ఉన్నారని న్యాయవాది హైకోర్టుకు నివేదించారు. 2019లో ఎత్తు విషయంలో క్వాలిఫై అయిన అభ్యర్థులు 2023లో అనర్హత సాధించడంపై గతంలో హైకోర్టులో వాదనలు జరిగాయని, పూర్తి



స్థాయి విచారణ తరువాత ఎస్ఐ ఫలితాలు నిలుపుదల చేయాలి అంటూ సింగిల్ జడ్జి ఉత్తర్వులు జడ శ్రవణ్ కుమార్ ఇచ్చిందన్నారు. ఆ ఉత్తర్వులను సవాలు చేస్తూ డివిజన్ బెంచ్‌కు రాష్ట్ర ప్రభుత్వం అప్పీలు చేసింది. అయితే అభ్యర్థులు ఎత్తు విషయంలో తామే నిర్ణయం తీసుకుంటామంటూ ప్రతి అభ్యర్థిని హైకోర్టుకు రావాల్సిందిగా రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. దీనికి అనుగుణంగా అందరి అభ్యర్థుల తరపున న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ ప్రమాణ పత్రం పిటిషనర్ల తరపున దాఖలు చేశారు. దీంతో పిటిషనర్లు అందరూ సోమవారం కోర్టు ముందు హాజరు కావాలని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల్లో ఐక్యత కొరకే ప్రథమ మహాసభ






**రాష్ట్ర మహాసభలో నూతన రాష్ట్ర కమిటీ ప్రకటన**

**రాష్ట్రస్థాయి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల మహాసభకు సంబంధించి సన్నాహక సమావేశంలో ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు**

**విజయవాడ, మేజర్ న్యూస్ :**ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్రస్థాయి మహాసభ డిసెంబర్ 10వ తేదీన విజయవాడ జింఖానా గ్రౌండ్స్ లో జరుగుతుందని, ఈ సభ వేదిక పై నూతన రాష్ట్ర కమిటీ ఆవిర్భావం జరుగుతుందని ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, అసోసియేషన్ రాష్ట్ర ఛైర్మన్ కే.సుమన్ , ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు పేర్కొన్నారు. రాష్ట్ర మహాసభ విజయవంతానికి అలాగే ఏర్పాట్లపై ఏపీజేఏసీ అమరావతి అనుబంధ సంఘాల నాయకులు, అలాగే 26 జిల్లాల కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా ఛైర్మన్లు, ప్రధాన కార్యదర్శులతో గురువారం విజయవాడలోని రెవెన్యూ భవన్లో సన్నాహక సమావేశం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఛైర్మన్ కే సుమన్, ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీజేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేట్ ఏజెన్సీల దోపిడి నుండి ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రక్షించి ఆప్కాస్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా మెరుగైన సేవలు అందిస్తున్న విధానాన్ని అభినందిస్తూ మొదటిగా రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్స్ పరిష్కారానికి ఏపీ జేఏసీ అమరావతి కృషి చేస్తుందని తెలిపారు. మహాసభ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఐక్యతకు చిహ్నంగా భవిష్యత్తులో మారుతుందని భవిష్యత్ తరాలకు నూతనంగా ఏర్పడబోయే రాష్ట్ర కమిటీ రాష్ట్ర సంఘం దిక్సూచి కావాలన్నారు. ఈ మహాసభకు గౌరవ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారావు గారు గౌరవ విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు గారు హాజరవుతున్నారని తెలుపుతూ రాష్ట్రంలోని ఔట్సోర్సింగ్ ఐక్యత కొరకు మహాసభకు హాజరవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమరావతి ప్రధాన కార్యదర్శి పలిశెట్టి దామోదర రావు, అసోసియేట్ ప్రెసిడెంట్ టీవీ ఫణిపేర రాజు, కోశాధికారి మురళీకృష్ణ నాయుడు, ఏపీజేఏసీ అమరావతి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మీ, గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల సంక్షేమ సంఘం కోశాధికారి జ్యోతి, రాష్ట్ర పశువైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జయప్రకాష్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు శాస్త్రి, క్లాస్ ఫోర్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లేశ్వరరావు, ప్రభుత్వ వాహన డ్రైవర్స్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి బాబురావు అమరావతి జేఏసీ సభ్య సంఘాల నాయకులు ప్రతినిధులు 26 జిల్లాలు జేఏసీ ఛైర్మన్లు ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

**ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టం అమలుపై ఫిర్యాదులకు**

# ప్రత్యేక పోర్టల్



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, నవంబర్ 30, మేజర్ న్యూస్ :** దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ (ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీస్) చట్టం అమలు కు సంబంధించి ఫిర్యాదు చేసేందుకు వీలుగా ప్రత్యేక పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీ రావు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. https://poa.apcfss.in ద్వారా బాధితులు ఎవరైనా ఎక్కడినుండైనా ఫిర్యాదు చేయొచ్చని.. ఈ ఫిర్యాదు స్వభావం ఆధారంగా వెంటనే అందులోని సమాచారం సంబంధిత అధికారులకు చేరుతుందన్నారు. ఉదాహరణకు ఎఫ్ఐఆర్, ఛార్జ్‌షీట్, విచారణకు సంబంధించిన సమస్య ఏదైనా ఉంటే అది వెంటనే పోలీసు శాఖకు చేరుతుందన్నారు. అదే విధంగా పరిహారానికి సంబంధించిన సమస్య అయితే రెవెన్యూ శాఖకు వెళ్తుందన్నారు. అధికారులు వారి లాగిన్ల ద్వారా ఫిర్యాదు స్టేటస్‌ను అప్‌డేట్ చేస్తూ పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసిన తర్వాత బాధితులకు ఒక సందేశం వస్తుందని.. అందుబాటులో ఉన్న లింక్ ద్వారా ఫిర్యాదు పరిష్కారం ఏ దశలో ఉందో తెలుసుకోవచ్చని వివరించారు. ఫిర్యాదుల స్టేటస్ నివేదికలను ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించేందుకు కూడా అవకాశముంటుందని తెలిపారు. ఏపీసీఎఫ్ఎస్ఎస్ అభివృద్ధి చేసిన ఈ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు.

**ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల్లో ఐక్యత కొరకే ప్రథమ మహాసభ**

**విజయవాడ,మేజర్ న్యూస్ :** కేంద్ర ఎన్నికలసంఘం డిసెంబర్ 2, 3, తేదీల్లో దేశవ్యాప్తంగా తలపెట్టిన "ఓటర్ల జాబితాల ఇంటింటి పరిశీలన" కార్యక్రమాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని , సక్రమమైన ఓటర్ల జాబితాల తయారీలో ఓటర్లు భాగస్వాములు కావాలని సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ప్రధానకార్యదర్శి డా. నిమ్మగడ్డ రమేష్ కుమార్ పిలుపు ఇచ్చారు. ఆమేరకు గురువారం ఆయన ఒక మీడియా ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బూత్ లెవల్ అధికారులు డిసెంబర్ రెండు, మూడు తేదీల్లో పోలింగు బూతులవద్ద ఓటర్ల జాబితాల పరిశీలన చేపడతారని, ఓటర్లు అప్రమత్తంగా ఉంటూ చేర్పులు, మార్పులు, తొలగింపులు, సక్రమంగా ఉన్నదీ లేనిదీ చూసుకోవాలని రమేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. పౌరులందరికీ రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కును వినియోగించుకోవడానికి సక్రమమైన ఓటర్ల జాబితాలు కీలకమని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఓటర్ల జాబితాల పరిశీలనకు బూత్ లెవెల్ అధికారులు పోలింగ్ బూత్ లలో ఉన్న సమయంలో ఓటర్లు తప్పనిసరిగా బూత్ లకు వెళ్ళాలని డా. రమేష్ కుమార్ ఆ ప్రకటనలో సూచించారు. బూత్ లెవెల్ అధికారుల వద్దకు వెళ్ళే సమయంలో నిబంధనల మేరకు నివాస ధృవపత్రం సహా అన్ని రకాల పత్రాలను వెంట ఉంచుకోవాలని డా.రమేష్ కుమార్ కోరారు. జాబితాలో తమ పేర్లు గానీ ,కుటుంబ సభ్యులపేర్లు గానీ లేనిపక్షంలో ఫారం 6ను సమర్పించాలని , తమ ఇంటి నంబరులో కుటుంబానికి సంబంధంలేని వ్యక్తులపేర్లు ఉంటే వాటి తొలగింపు కోసం ఫారం 7 ను సమర్పించాలని, కుటుంబసభ్యుల పేర్లు వేర్వేరు బూత్ లలో చెల్లా చెదురుగా నమోదై ఉంటే, వారు ఒకే బూత్ జాబితాలోకి మార్చేందుకు ఫారం 8 సమర్పించాలని డా.రమేష్ కుమార్ సూచించారు. సమర్పించిన ఫారాలకు తగిన రసీదు కూడా పొందాలని కూడా ఆయన సూచించారు. రాష్ట్రంలో ఫారం 7 ను దుర్వినియోగం చేసి పలువురు అసలైన ఓటర్ల పేర్లను జాబితాల నుండి తొలగించినట్లు పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయని , అందులో మూకుమ్మడి దరఖాస్తులు కూడా ఉన్నాయని ఆయన ఆ ప్రకటన లో గుర్తు చేశారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి జారీచేసిన మార్గదర్శకాల ప్రకారం మూకుమ్మడి తొలగింపుల పరిశీలన కోసం ప్రతి నియోజకవర్గంలో ముగ్గురు అధికారులతో కూడిన కమిటీ ఉంటుందని , ఆ కమిటీ ఆమోదం తోనే తొలగింపులు చేపట్టాల్సి ఉంటుందని , ఈ విషయాన్ని ఓటర్లు , వివిధ రాజకీయ పక్షాల కార్యకర్తలు గమనంలో ఉంచుకోవాలని డా.రమేష్ కుమార్ ఆ ప్రకటనలో సూచించారు. నివాసగృహంలో ఉండటం లేదన్న పేరుతో ఓటర్ల పేర్లను అధికారులు పెద్ద ఎత్తున తొలగిస్తున్న ధోరణి కూడా రాష్ట్రంలో కనిపిస్తున్నదని, కరోనా అనంతరం ఉద్యోగ , వ్యాపార వ్యవహారాల కోసం స్వగ్రామాల నుండి, ఇంటి నుండి పని చేస్తున్నారని వారి పని పరిస్థితుల ఆధారంగా ఓటు హక్కు కల్పించాల్సిన అవసరం ఉంటుందని డా.నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అధికారుల అజాగ్రత్త కారణంగా ఓటు హక్కును కోల్పోయినట్లైతే అటువంటి ఓటర్లు హైకోర్టును ఆశ్రయించి తమ హక్కును తిరిగి పొందవచ్చునని ఆయన సూచించారు. రాష్ట్రంలో నిష్పాక్షిక , స్వేచ్ఛాయుత పారదర్శక ఎన్నికలు జరిగేందుకు వీలుగా సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ కృషి చేస్తున్నదని, ఇప్పటికే ఈ విషయంలో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశామని, సుప్రీం కోర్టును కూడా ఆశ్రయించామని డా.నిమ్మగడ్డ రమేష్ కుమార్ గుర్తు చేశారు. సక్రమమైన ఓటర్ల జాబితాల తయారీలో అధికారులకు , ఓటర్లకు సహకరించేందుకు సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ నిరంతరం అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.

# విజయవాడలో ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్





**విజయవాడ, నవంబర్ 30, మేజర్ న్యూస్ :** ఆంధ్రాలో ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ వ్యాపార విస్తరణలో భాగంగా ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ తాజాగా విజయవాడలో అడుగుపెట్టింది. విజయవాడ బెంజిసర్కిల్ సమీపంలో ఈశాఖను ప్రారంభించారు. గురువారం బందరు రోడ్డులోని ఓ హోటల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ ఇట్టిరా డేవిస్ మాట్లాడుతూ విజయవాడ లో ప్రారంభం చేసిన శాఖలతో మొత్తం శాఖల సంఖ్య 700కి చేరుకుందన్నారు. బ్యాంకింగ్ సేవలను మరిన్ని రాష్ట్రాలకు విస్తరించాలనే ఉద్దేశంతో ఆంధ్ర లోని విజయవాడలో అడుగుపెట్టినట్లు, దీంతో తన వ్యాపారాన్ని 26 రాష్ట్రాలకు విస్తరించినట్లు అయిందని తెలిపారు. ఈ శాఖల్లో పొదుపు, కరెంట్ ఖాతాలతోపాటు గృహ, చిన్న సంస్థలకు రుణాలు ఇస్తున్నట్లు చెప్పారు. పొదుపు ఖాతాలపై 7.50 శాతం వార్షిక వడ్డీని ఆఫర్ చేస్తున్న బ్యాంక్..560 రోజుల కాలపరిమితి కలిగిన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 8.75 శాతం వడ్డీని ఆఫర్ చేస్తుందన్నారు. సూక్ష్మ, చిన్నస్థాయి సంస్థలకు రూ.10 లక్షల నుంచి రూ.10 కోట్ల వరకు, రూ.5 లక్షల నుంచి రూ.75 లక్షల వరకు గృహ రుణాలు అందిస్తున్నట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో రాజమండ్రి, విశాఖపట్నం తమ శాఖలను విస్తరించనున్నట్లు ఆయన ప్రకటించారు. చీఫ్ బిజినెస్ ఆఫీసర్ కరోల్ ఫుర్టాడో మాట్లాడుతూ ఏపీలో ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ సేవలు ముందుకు తీసుకెళ్తామని అన్నారు. సేవింగ్స్ అండ్ ప్రివిలేజ్ సేవింగ్స్ ఖాతా ఉన్నాయని, ఇది ఏడాది 7.5 వడ్డీ రేటు అందిస్తుందన్నారు.

ఏ బ్యాంక్ ఏటీఎం వద్దనైనా అపరిమితి ఉచిత లావాదేవీలు, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ ద్వారా జరపొచ్చన్నారు. సీనియర్ సిటిజన్ ఖాతా, మహిళ గరిమా ఖాతా, ఎన్నారై ఖాతా, సొల్యూషన్స్ ఖాతాలు ఉన్నాయని తెలిపారు. సీనియర్ సిటిజన్, వికలాంగులకు డోర్ స్టెప్ బ్యాంకింగ్ సేవలు అందిస్తున్న మని అన్నారు. ఈ సమావేశంలో చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ లక్ష్మణ్ వెలయుతం, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ రమేష్ మూర్తి, నగర మాజీ మేయర్ కోనేరు శ్రీధర్, ఏపీ, తెలంగాణ హెడ్ సత్యంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ డ్రెయిన్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన





**కంచికచర్ల నవంబర్ 30 మేజర్ న్యూస్ :** మండలంలోని చెవిటికల్లు గ్రామంలో సిసి డ్రైనేజ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ రూ.5 లక్షల అంచనా వ్యయంతో సీసీ డ్రైనేజీ నిర్మాణ పనుల జరుగుతాయి అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. గ్రామాల్లో మురుగునీటి పారుదల వ్యవస్థ పై ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. త్వరలో మరిన్ని నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు. జగనన్న పాలనలో ప్రతి గ్రామంలో గ్రామ సచివాలయ భవన నిర్మాణం, రైతు భరోసా కేంద్రం భవన నిర్మాణం, వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణం, నాడు - నేడు ద్వారా పాఠశాల అభివృద్ధి చేయడంతో పల్లెల్లో కొత్త శోభ సంతరించుకుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయండి



## ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్

**కంచికచర్ల నవంబర్ 30 మేజర్ న్యూస్ :** డిసెంబర్ 5 వ తేదీన జరుగనున్న సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాల్సిందిగా డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక మార్కెట్ యార్డులో గురువారం కంచికచర్ల మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు పెద్దపీట వేసిందన్నారు. 60 శాతం పైగా ఉన్న ఆయా వర్గాల కుటుంబాలకు లబ్ధి చేకూరినట్లు వెల్లడించారు. జగనన్న సంక్షేమ పాలనలో ప్రతి గ్రామానికి 15 కోట్ల పైగా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర డిసెంబర్ 5న నందిగామ పట్టణంలో జరగనున్నది అన్నారు. ఈ బస్సు యాత్రకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి కార్యకర్తలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. నాయకులు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సామాజిక సాధికార బస్సు యాత్రకు ప్రజలను ఆహ్వానించాలని సూచించారు.

బస్సు యాత్ర పోస్టర్ ను నాయకులతో కలిసి ఎమ్మెల్సీ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నాటు వైద్యంతో ప్రాణాపాయానికి తెచ్చుకోకండి

**మొవ్వ మేజర్ న్యూస్:** పాముకాటుకు గురైన వారు మూఢనమ్మకాలు,నాటు వైద్యంతో ప్రాణాపాయ స్థితికి తెచ్చుకోవద్దని మొవ్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేశ్వరి ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ వరి నాట్లు ప్రారంభం కావడంతో పొలాల్లో పాములు అధికంగా ఉండి ప్రతిరోజు పాముకాటు కేసులు అధికంగా వస్తున్నాయని తెలిపారు. పాముకాటుకు గురైన వారు అతి తక్కువ సమయంలో దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాలని సూచించారు. మూఢనమ్మకాలు, నాటు వైద్యం జోలికి పోకుండా విలువైన సమయాన్ని వృధా చేసుకుని ప్రాణాపాయ స్థితికి తెచ్చుకోవద్దని డాక్టర్ రాజేశ్వరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# యువతరం ఓట్లు-ప్రగతికి మెట్లు ఓటరు నమోదు అవగాహన సదస్సు




**గన్నవరం, నవంబర్ 30, మేజర్ న్యూస్ :** ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామం పరిధిలోని ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులతో భారత ఎన్నికల సంఘం ఆదేశానుసారం ఉంగుటూరు మండల తహసిల్దార్ ఓటర్ నమోదు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉంగుటూరు మండల తహసిల్దార్ దోనవల్లి వనజాక్షి విద్యార్థులతో మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని, 17 సంవత్సరాలు నిండిన యువత కూడా ప్రాస్పెక్టివ్ ఓటరుగా నమోదు చేసుకోవచ్చుని, యువతరం ఓటు ద్వారా మెరుగైన అభివృద్ధి జరుగుతుందని, ముఖ్యంగా చదువుకున్న యువత ఓటు హక్కు గురించి దాని ప్రాముఖ్యత తెలుసుకొని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు, ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ఆన్లైన్లో ఓటు నమోదు ప్రక్రియ గురించి డిజిటల్ స్క్రీన్ పై వివరాలు తెలియజేశారు, అనంతరం ఉషా రామా కాలేజీ విద్యార్థినీ విద్యార్థులు, ఉంగుటూరు మండల రెవెన్యూ సిబ్బంది, కలిసి ఓటు హక్కు అవగాహన సదస్సు ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు మండల తాసిల్దార్ దొనవల్లి వనజాక్షి, డిప్యూటీ తాసిల్దార్ పి శ్రీలత, ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ జీవికేఎస్వీ ప్రసాద్, తేలప్రోలు పంచాయతీ కార్యదర్శి వి కృపా కుమార్, తేలప్రోలు వీఆర్వోలు నలిని కుమార్, సునీల్ కుమార్‌లతో పాటు మండలంలోని వీఆర్వోలు, వీఆర్ఏలు, బిఎల్వోలు, తదితరులు పాల్గొన్నారు.

17వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999